

## పెళ్లిపిలుపుతో...

# నగదుకు డిమాండ్!

ఈ రోజుల్లో అన్నిటి ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పెళ్లి ఖర్చులు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. భారత సమాజంలో పెళ్ళి ఖర్చు భారం అంతా వధువు తండ్రే భరిస్తుంటాడు. అదే విదేశాలలో కుటుంబ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కాబోయే వధూవరులే ఎక్కువగా భరిస్తుంటారు. అమెరికాలో అయితే ఈ పద్ధతి మరీ ఎక్కువగా సాగుతుంటుంది. అయితే, రానురాను పెళ్ళి ఖర్చులు పెరిగిపోతుండడంతో ఈ భారం భరించడానికి అమెరికన్ వధూవరులు కొత్త మార్గాల అన్వేషణలో పడ్డారు. అందువల్ల వారు తమ మిత్రులను, అతిథులను నగదు కానుకల కోసం అడుగుతున్నారు. క్రిస్టల్, టోస్టర్లు, ఇతర వస్తు రూప కానుకలు వద్దంటున్నారు వారు. 'మా వివాహానికి ఆహ్వానిస్తున్నందుకు మేము ఆనందిస్తున్నాం. గమనిక: దయచేసి మీ చెక్ బుక్‌తో రండి' అని ఒక జంట పంపిన శుభలే ఖలో ఉంది. తమ కాపు రానికి కావలసిన దుస్తులు, గృహోపక రణాలు అన్నీ ఇప్పటికే తమ వద్ద ఉన్నాయని, అందుకే తా ము ఆవిధంగా శుభలేఖలో రాశామని వారు వివరించారు. ఆ శుభలేఖను అందు కున్న మిత్రు లు మొదట దిగ్భ్రాంతి చెందినా తరువాత ఆ జంట కోరిన విధంగా నగదుగానే కానుకలు అందజేశారు. ఇక 27 సంవత్సరాల జార్జియా లాదర్-రిచ్‌మండ్ ఇటీవల ఓరేగావ్‌లో ఒక వివా హానికి న్యూయార్క్ నుంచి వెళ్ళారు. ఆ వధూవరులు సాంప్రదాయక కానుకల జాబితాను పంపడానికి బదులు పెళ్ళి, హనీమూన్ వస్తువులకు విరాళాల కోసం ఇంటర్నెట్ ద్వారా అభ్యర్థించారు. వధూవరులు ఊరేగే కారు ఖర్చు భరించడానికి లాదర్-రిచ్‌మండ్ సంసిద్ధత వ్యక్తం చేశారు. 'మేము ఆ

...తరువాయి 24వ పేజీలో



## తమిళంవైపు కత్రినా చూపు!

బాలీవుడ్ తారలు దక్షిణాది చిత్రాల్లో నటించడం సాధారణమే. మల్లీశ్వరి, అల్లరిపిడుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచితమైన కత్రినా ఆ చిత్రాలు అంతగా విజయవంతంకాకపోవడంతో తన దృష్టిని ఇతర భాషా చిత్రాలవైపు మళ్ళించింది. వెంకటేశ్ తో మల్లీశ్వరి చిత్రం తరువాత ఆమె అడిగే పారితోషికాన్ని చూసి తెలుగు నిర్మాతలు ఆమెను తమ చిత్రాల్లో బుక్ చేసుకునేందుకు భయపడ్డారు. అల్లరిపిడుగు చిత్రంలో నటించే అవకాశం ఆమెకు లభించింది. కాని ఈ అల్లరిపిడుగు చిత్రం అనుకున్నంతగా విజయంకాకపోవడంతో కత్రినావైపు తెలుగు నిర్మాతలు దృష్టి పెట్టడం లేదు. దాంతో తెలుగులో ఇక మంచి ఆఫర్లు రాకపోవచ్చని భావించిన కత్రినా ఇప్పుడు తన దృష్టిని తమిళ సినీరంగంవైపు సారించింది. అక్కడ అదృష్టం ఆమెను వరించింది. తమిళంలో విక్రమ్ సరసన నటించే అవకాశం కత్రినాకు దక్కిందని వార్త. ఎ.ఎం. రత్నం నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ అని పేరు పెట్టారు. అపరిచితుడు చిత్రంతో పాపులర్ హీరోగా మారిన విక్రమ్ ఈ భీమ చిత్రంలో గ్లామర్‌గా కనిపించాలని ప్రయత్నిస్తున్నారు. దానికి బాలీవుడ్ హీరోయిన్ కూడా తోడు కావడం వల్ల అందరి దృష్టి ఇప్పుడు భీమ చిత్రంపై ఉంది. కత్రినాకు మలయాళ చిత్రంలో కూడా నటించే ఛాన్స్ లభించినట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.